సందేశం

# ప్రజాపునాదిని పెంపొందించుకుంటూ
# గెరిల్లా యుద్ధాన్ని తీవ్రతరం-విస్తృతం చేస్తూ
# విప్లవ ప్రతీఘాతుక దాడి-మిషన్ 2017ను
# దృఢంగా ప్రతిఘటిద్దాం! ఓడిద్దాం!

*పార్టీ 13వ వార్షికోత్సవాన్ని సెప్టెంబర్ 21 నుంచి 27 వరకూ దేశవ్యాప్తంగా విప్లవోత్సాహంతో, విప్లవ స్ఫూర్తితో నిర్వహించండి!*

*పార్టీ కమిటీలకూ, సభ్యులకూ, ప్రజా విముక్తి గెరిల్లా సైనిక కమాండర్లకూ, యోధులకూ, పార్టీ సానుభూతిపరులకూ, విప్లవ ప్రజా కమిటీల నాయకత్వానికీ-సభ్యులకూ, విప్లవ ప్రజాసంఘాలకూ, విప్లవ ప్రజానీకానికీ కేంద్రకమిటీ పిలుపు!*

**కేంద్రకమిటీ**

**భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)**

చేపట్టే విప్లవకర భూసంస్కరణలు విప్లవానికి అనుకూలతల్ని సృష్టిస్తాయి.

- ★ సామ్రాజ్యవాద నయా ఉదారవాద విధానాలకు వ్యతిరేకంగా విస్థాపన తదితర సామాజిక, రాజకీయ, ఆర్థిక, పర్యావరణ సమస్యలపై పీడిత ప్రజల్ని, వ్యవసాయ సంక్షోభంతో తీవ్రమైన అసంతృప్తితో ఉన్న రైతాంగాన్ని సమీకరించి పెద్దెత్తున ఆందోళనలు నిర్మిస్తూ వాటిని ప్రజాయుద్ధంతో జోడించండి! విప్లవ, ప్రజాస్వామిక సంఘాలు, శక్తులు, వ్యక్తులు మరియు విశాల ప్రజారాసులను సమీకరిస్తూ విశాల ప్రాతిపదికన బలమైన ప్రజా ఉద్యమాన్ని నిర్మించండి!
- ★ బ్రాహ్మణీయ హిందూ ఫాసిజానికి వ్యతిరేకంగా విప్లవ శక్తులను, ప్రజాస్వామికవాదులను, ప్రగతిశీల శక్తులను, సంస్థలను, మైనార్టీ ప్రజలను, లౌకికవాదులను కలుపుకొని బలమైన సమరశీల ఉద్యమాన్ని నిర్మించండి!
- ★ ఆదివాసీ, దళిత, మహిళా, మతపరమైన మైనారిటీల సమస్యలపై కేంద్రీకరించి ఉమ్మడి వేదికలపై ప్రజల్ని సంఘటితం చేస్తూ విశాల ప్రజా ఉద్యమాన్ని నిర్మించండి!
- ★ ప్రచండ-అవాకిన్‌ల నయా రివిజనిజంతో సహా రకరకాల రివిజనిజం, గాంధీయిజం, చట్టబద్ధ పోరాటవాదం, సంస్కరణవాదం, ఆర్థికవాదం, పార్లమెంటరిజం, పోస్ట్ మోడర్నిజం వంటి బూర్జువా సిద్ధాంతాలను ఎండగట్టండి! మార్క్సిజం-లెనినిజం-మావోయిజమే సామ్రాజ్యవాదాన్ని భూస్థాపితం చేసి ప్రపంచ పీడిత జాతుల, ప్రజల విముక్తి చేసే ఏకైక సిద్ధాంతమని చాటిచెప్పండి!
- ★ విప్లవోద్యమ ప్రాంతాల్లో మానవహక్కుల ఉల్లంఘనలకు పాల్పడుతున్న ప్రభుత్వ కిరాయి పోలీసు, కమాండో, పారామిలటరీ బలగాలకూ, రాజ్య ప్రాయోజిత విప్లవ ప్రతీఘాతక సంస్థలూ, ముఠాల రాజ్యహింసకు వ్యతిరేకంగా ప్రజల్ని, ప్రజాస్వామిక శక్తుల్ని కదిలించి పోరాడండి! బలమైన ప్రజా ప్రతిఘటనా ఉద్యమాన్ని నిర్మించండి!
- ★ జాతులకు స్వయంనిర్ణయాధికారంతో సహా విడిపోయే హక్కు కోసం పోరాడుతున్న కశ్మీర్, నాగాలాండ్, అసోం, మణిపూర్ తదితర జాతి విముక్తి పోరాటాలపై, ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడుతున్న బోడోలాండ్, గూర్ఖాలాండ్ వంటి ఉద్యమాలకు మద్దతుగా పెద్దెత్తున ప్రజలను కదిలించండి!
- ★ ప్రపంచవ్యాప్తంగా సాగుతున్న సామ్రాజ్యవాద వ్యతిరేక ఉద్యమాలకు మద్దత్తుగా ప్రజల్ని కూడగట్టండి! వాటి నుంచి భారత విప్లవానికి మద్దతును సమీకరించండి!

విప్లవాభినందనలతో,

**కేంద్రకమిటీ,**

తేదీ : 11-8-2017 **భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)**

(సందేశం)

## ప్రజాపునాదిని పెంపొందించుకుంటూ
## గెరిల్లా యుద్ధాన్ని తీవ్రతరం-విస్తృతం చేస్తూ
## విప్లవ ప్రతీఘాతుక దాడి-మిషన్ 2017ను
## దృఢంగా ప్రతిఘటిద్దాం! ఓడిద్దాం!

***పార్టీ 13వ వార్షికోత్సవాన్ని సెప్టెంబర్ 21 నుంచి 27 వరకూ***
***దేశవ్యాప్తంగా విప్లవోత్సాహంతో, విప్లవ స్ఫూర్తితో నిర్వహించండి!***

మొట్టమొదట మన పార్టీ 13వ వార్షికోత్సవం సందర్భంగా వివిధ స్థాయి పార్టీ కమిటీలకూ, సభ్యులకూ, ప్రజా విముక్తి గెరిల్లా సైనిక (పిఎల్‌జిఏ) కమాండర్లకూ, యోధులకూ, పార్టీ సానుభూతిపరులకూ, విప్లవ ప్రజా కమిటీల (ఆర్‌పిసి) నాయకత్వానికీ-సభ్యులకూ, విప్లవ ప్రజాసంఘాలకూ, విప్లవ ప్రజానీకానికీ పార్టీ కేంద్రకమిటీ హృదయపూర్వకంగా విప్లవాభినందనలు తెలియజేస్తోంది. అలాగే మన పార్టీ నేతృత్వంలో దేశంలో సాగుతున్న ప్రజాయుద్ధానికి అంతర్జాతీయ స్థాయిలో మద్దత్తును కూడగట్టే ఉద్యమాన్ని నిర్వహిస్తున్న వివిధ దేశాల మావోయిస్టు పార్టీలకూ, సంస్థలకూ ఈ సందర్భంగా మన సిసి విప్లవాభినందనలు తెలుపుతున్నది.

**ప్రియమైన కామ్రేడ్స్!**

మన పార్టీకీ, విప్లవ ప్రజానీకానికీ అత్యంత ప్రాధాన్యత కలిగిన రోజు సెప్టెంబర్ 21. 2004 సెప్టెంబర్ 21 నాడు దేశంలోని రెండు ప్రధాన విప్లవ స్రవంతులు విలీనమై మన పార్టీ - భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) ఆవిర్భవించింది. పార్టీ 13వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని గెరిల్లా యుద్ధాన్ని తీవ్రతరం-విస్తృతం చేస్తూ విప్లవ ప్రతీఘాతుక దాడి-మిషన్ 2017ను దృఢంగా ప్రతిఘటిస్తూ ఓడించే లక్ష్యంతో సెప్టెంబర్ 21 నుండి 27 వరకూ పార్టీ వార్షికోత్సవాన్ని దేశవ్యాప్తంగా మన ఉద్యమ ప్రాంతాల్లో, పట్టణాల్లో, నగరాల్లో విప్లవోత్సాహంతో, విప్లవ స్ఫూర్తితో జరపాల్సిందిగా పార్టీ కమిటీలకూ, సభ్యులకూ, ప్రజా విముక్తి గెరిల్లా సైనిక (పిఎల్‌జిఏ) కమాండర్లకూ, యోధులకూ, పార్టీ సానుభూతిపరులకూ, విప్లవ ప్రజా కమిటీల (ఆర్‌పిసి) నాయకత్వానికీ-సభ్యులకూ, విప్లవ ప్రజాసంఘాలకూ, విప్లవ ప్రజానీకానికీ కేంద్రకమిటీ పిలుపునిస్తోంది.

మన పార్టీ నాయకత్వంలో కొనసాగుతున్న విప్లవోద్యమాన్ని సమూలంగా నిర్మూలించే

లక్ష్యంతో శత్రువు దేశవ్యాప్తంగా కొనసాగిస్తున్న విప్లవ ప్రతీఘాతుక నిర్బంధకాండలో భాగంగా నీలంబూర్ వంటి బూటకపు ఎన్‌కౌంటర్లలో, శత్రు బలగాలతో జరిగిన రాంగూడ (ఏఓబి), బుధా నది (బిజె) వంటి ఎన్‌కౌంటర్లలో, కోవర్టు ఆపరేషన్లలో, పిఎల్‌జిఏ బలగాలపై శత్రువు జరిపిన ఆంబుష్‌లలో, బీహార్-ఝార్ఖండ్‌లో టిపిసి, జెజెఎంపి వంటి విప్లవ ప్రతీఘాతుక హంతక ముఠాల దాడులలోనూ; పోలీసు, కమాండో, పారా మిలటరీ బలగాలపై మన పిఎల్‌జిఏ బలగాలు అత్యంత సాహసోపేతంగా నిర్వహించిన దాడుల్లోనూ, వృద్ధాప్యం, అనారోగ్యం, పాముకాటు తదితర కారణాలతోనూ దేశవ్యాప్తంగా గత సంవత్సర కాలంలో సుమారు 180 మంది మన ప్రియమైన కామ్రేడ్స్, ప్రజలు తమ విలువైన ప్రాణాలను అర్పించారు. వీరిలో 50 మందికి పైగా మహిళా కార్యకర్తలు, గ్రామీణ మహిళలు ఉన్నారు.

ఈ సంవత్సర కాలంలో ఇద్దరు భారత విప్లవ నాయకులు, మన పార్టీ కేంద్రకమిటీ, పొలిట్‌బ్యూరో సభ్యులు కామ్రేడ్ నారాయణ్ సన్యాల్ (బిజయ్‌దా) (80), కేంద్రకమిటీ సభ్యులు కామ్రేడ్ కుప్పు దేవరాజ్ (రమేష్, యోగేష్) (62)ల అమరత్వం విప్లవోద్యమానికి తీరని నష్టం. తీవ్ర అనారోగ్యానికి గురై వైద్యం కోసం కోజికోడ్ వెళుతున్న కామ్రేడ్స్ దేవరాజ్, అజితలను 'ఆపరేషన్ బ్రహ్మగిరి'లో భాగంగా అరెస్టు చేసిన శత్రు కేంద్ర-రాష్ట్ర ఇంటలిజెన్స్ అధికారులు తీవ్ర చిత్రహింసలకు గురిచేసి నవంబర్ 24న కేరళ రాష్ట్రం నీలంబూర్ అటవీ ప్రాంతంలో కాల్చి చంపారు. కామ్రేడ్ నారాయణ్ సన్యాల్ కేన్సర్ వ్యాధితో ఏప్రిల్ 16న కోల్‌కతాలో అమరులైనారు. రాష్ట్ర కమిటీ సభ్యులు బీహార్-ఝార్ఖండ్ (బిజె)లో సీనియర్ కామ్రేడ్ రఘునాథ్ మహతో, ఆంధ్ర-ఒడిశా బార్డర్ (ఏఓబి)లో కామ్రేడ్స్ ప్రసాద్, దయ, పశ్చిమ కనుమల (డబ్ల్యుజి)లో కామ్రేడ్ అజిత (కావేరి) అమరులయ్యారు. అలాగే రీజనల్ కమిటీ సభ్యుడు కామ్రేడ్ సంగ్రామ్ ముర్మూ (బిజె), జిల్లా కమిటీ సభ్యులు ఏఓబిలో కామ్రేడ్స్ ప్రభాకర్, కిరణ్, బిజెలో కామ్రేడ్స్ యతీన్ (కోయల్-శంఖ్), శైలేష్, అజిత్ యాదవ్, దండకారణ్యం (డికె)లో కామ్రేడ్స్ జగత్ (పశ్చిమ బస్తర్), పాలీ (దర్భ), కైలాశ్ (తూర్పు బస్తర్), సబ్‌జోనల్ కమిటీ సభ్యుడు కామ్రేడ్ నాగేంద్ర యాదవ్ (బిజె); ఏరియా కమిటీ కార్యదర్శి కామ్రేడ్ షమీల (ఆర్‌కెబి); ఏరియా కమిటీ, ప్లాటూన్ పార్టీ కమిటీ సభ్యులు 38 మంది (ఇందులో పిఎల్‌జిఏకు చెందిన అనేక మంది దళం, సెక్షన్, ప్లాటూన్ కమాండర్లు/డిప్యూటీ కమాండర్లుగా పనిచేశారు), గ్రామ పార్టీ కమిటీల, విప్లవ ప్రజా కమిటీల (ప్రభుత్వాల) నాయకులు ముగ్గురు, ప్రజా మిలీషియా కమాండర్లు ఐదుగురు, విప్లవ ప్రజా సంఘాల నాయకులు ముగ్గురితో పాటు పదుల సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, పిఎల్‌జిఏ, ప్రజా మిలీషియా పోరాట యోధులు, విప్లవ సానుభూతిపరులు-ప్రజలు మొదలైనవారు ప్రజాయుద్ధంలో అమరులయ్యారు.

మహిళా కేడర్లలో ఏఓబిలో కామ్రేడ్స్ మమత, లత (భారతి), కాంత నానా వంటి సీనియర్ పార్టీ కార్యకర్తలు, కామ్రేడ్స్ బుధ్రి, మంజుల (ఉంగి), టుబ్రి (కోరాపుట్); డికెలో కామ్రేడ్స్



మరిన్ని విజయాలు సాధించే లక్ష్యంతో పురోగమించండి!

గత సంవత్సర కాలంలో పాలకవర్గాలు కొనసాగించిన మిషన్-2016, మిషన్-2017కు వ్యతిరేకంగా మన పార్టీ నాయకత్వంలో సాగించిన ప్రజాయుద్ధాన్ని మదింపు చేసుకోవాలి. అందులో మన అనుభవాలను సంశ్లేషించి వాటి నుంచి పాజిటివ్, నెగటివ్ పాఠాలను నేర్చుకోవాలి. మనం మరిన్ని విజయాలు సాధిస్తూ పురోగమించేందుకై వర్గపంథా-ప్రజాపంథాలపై ఆధారపడి తగిన ఎత్తుగడలను, కర్తవ్యాలను రూపొందించుకోవాలి.

మిషన్-2017లో భాగంగా విప్లవోద్యమ ప్రాంతాల్లో ప్రజలపై, ప్రజాస్వామికవాదులపై దోపిడీ పాలకవర్గాలు కొనసాగిస్తున్న యుద్ధానికి వ్యతిరేకంగా స్థానిక స్థాయి నుండి కేంద్ర స్థాయి వరకు ప్రజాస్వామిక శక్తులను కూడగట్టి ఐక్య వేదికల్ని నిర్మించాలి. ఇప్పటికే ఉన్న వేదికల్ని క్రియాశీలంగా పని చేయించాలి.

★ బోల్షివీకరణ క్యాంపెయిన్ అనుభవాలపై ఆధారపడి పార్టీని నిరంతరం బోల్షివీకరించండి!
మన పార్టీ చేపట్టిన బోల్షివీకరణ కేంపెయిన్ ఆశించిన దిశలో ఒక మేరకు సత్ఫలితాలను ఇస్తున్నది. ఈ కేంపెయిన్ ద్వారా వస్తున్న అనుభవాలతో పార్టీని బోల్షివీకరించే విధంగా నిరంతరం ఆచరణను కొనసాగించాల్సిన అవసరం ఉంది. దీన్ని దృష్టిలో ఉంచుకొని పై నుంచి కింది వరకూ పార్టీ శ్రేణులు దృఢ సంకల్పంతో కార్యాచరణను కొనసాగించాలి. ఈ క్యాంపెయిన్ పూర్తికాని చోట్ల కార్మికవర్గ స్ఫూర్తితో విజయవంతంగా పూర్తి చేసే విధంగా ప్లాన్ చేసుకోవాలి, దాన్ని అమలు చేయాలి.

★ మారుతున్న సామాజిక పరిస్థితులకు అనుగుణంగా ప్రజాయుద్ధ ఎత్తుగడలను అభివృద్ధి చేసుకునే లక్ష్యంతో అన్ని రాష్ట్రాలు/స్పెషల్ ఏరియాలు/స్పెషల్ జోన్లలో సామాజిక పరిశీలన, వర్గ పరిశీలన నిర్వహించండి! సరైన ఎత్తుగడలను రూపొందించి నిర్దిష్ట పరిస్థితులకు సృజనాత్మకంగా అన్వయించి ప్రజాయుద్ధాన్ని పురోగమింపజేయండి!

★ 2017 నవంబర్ 7 నుండి 13 వరకు ప్రపంచాన్ని కుదిపివేసిన రష్యన్ బోల్షివిక్ విప్లవ శత వార్షికోత్సవాన్నీ, 2018 మే 5 నుండి 11 కార్ల్ మార్క్స్ ద్విశతాబ్ది జయంతి ఉత్సవాలను నిర్వహించండి!

★ నూతన ప్రజాస్వామిక విప్లవ ప్రధాన అంతస్సారంగా ఉన్న విప్లవకర భూసంస్కరణలపై కేంద్రీకరించండి!
విప్లవకర భూసంస్కరణలు అనేవి ప్రజాస్వామిక విప్లవ ప్రధాన అంతస్సారంగా ఉంటాయి. అవి విశాల ప్రజానీకంలో మెజారిటీగా ఉన్న రైతాంగ ప్రజారాశుల్ని ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా, సాంస్కృతికంగా విముక్తి చేస్తాయి. రైతాంగ ప్రజారాశుల నుంచి దృఢమైన, పటిష్టమైన మద్దతును సంపాదించుకొని, నూతన జనతా ప్రజాస్వామిక విప్లవాన్ని దీర్ఘకాలిక ప్రజాయుద్ధం ద్వారా విజయవంతం చేసే మార్గం ఇదే. మనం

వినియోగించాలని; (కమాండో బలగాలను హెలికాప్టర్లతో తరలించి దాడి చేయడంతో పాటు వాటి నుండే (స్ట్రాఫింగ్ అంటే కిందిగా ఎగిరే హెలికాప్టర్ల నుండి ఫైరింగ్ చేయడం, డ్రోన్ దాడులు చేయడం), బలగాలకు నూతన తరహా శిక్షణ ఇవ్వాలని; సుక్మా, బీజాపూర్‌లలో కౌంటర్ ఇన్‌సర్జెన్సీ స్కూళ్లను ఏర్పాటు చేయాలని; కేంద్ర-రాష్ట్ర బలగాల మధ్య సమన్వయాన్ని పెంచాలని; ఉద్యమ ప్రాంతాల్లో రోడ్లను పారామిలటరీ బలగాల రక్షణలో ఆధునిక టెక్నాలజీని వినియోగించుకొని వీలైనంత త్వరగా పూర్తి చేయాలని; మరిన్ని కమ్యూనికేషన్ టవర్లను నిర్మించాలని మొదలైన నిర్ణయాలు చేశారు. ఇకపై జాతీయ భద్రతా మండలి సలహాదారు అజిత్ డోభాల్, దేశ అంతర్గత భద్రతా సలహాదారు కె. విజయకుమార్‌లు మావోయిస్టుల నిర్మూలనా క్యాంపెయిన్‌ను గైడ్ చేస్తారని ప్రకటించారు. ఇందులో తీసుకున్న నిర్ణయాల్లో అతి ముఖ్యమైనది సర్జికల్ స్ట్రయిక్స్ చేయడం. ఇవన్నీ 2019లో రానున్న పార్లమెంటరీ ఎన్నికలకు ముందే పథకం ప్రకారం మన పార్టీ విప్లవ నాయకత్వాన్నీ, విప్లవ స్వీయాత్మక శక్తులనూ నిర్మూలించి భారత విప్లవోద్యమాన్ని ఓడించాలన్న లక్ష్యాన్ని వెల్లడిస్తున్నాయి. ఈ లక్ష్యంతోనే మిషన్ 2017 చాలా దూకుడుగా హంతక దాడులతో ప్రారంభమైంది. రానున్న రెండు సంవత్సరాలు భారత విప్లవోద్యమానికి తీవ్రమైన సవాలుగా ఉంటాయి.

ప్రజా పోరాటాలను అణచివేయడానికి దోపిడీ పాలకవర్గాలు ఎంతటి క్రూర అణచివేతకు పాల్పడినా అంతిమంగా అది విఫలంకాక తప్పదనీ చరిత్ర పదే పదే రుజువు చేసింది. ఈ అనుభవంతో విప్లవోద్యమాన్ని నిర్మూలించే లక్ష్యంతో భారత పాలకవర్గాలు కొనసాగిస్తున్న మిషన్-2017ను ఓడించడం, పై నుంచి కింది వరకూ పార్టీ నాయకత్వాన్ని పరిరక్షించుకుంటూ ఉద్యమాన్ని పురోగమింపజేయడం తక్షణ కర్తవ్యంగా చేపట్టాలి. ప్రజాపునాదిని పెంపొందించుకుంటూ వర్గపంథా-ప్రజాపంథాపై ఆధారపడి ప్రజాయుద్ధాన్ని-గెరిల్లా యుద్ధాన్ని కొనసాగించాలి. ఇందులో విజయం సాధించాలంటే, వీలైనంత వరకూ మన శక్తులను కాపాడుకోవాలి. శత్రు బలహీనతలను వినియోగించుకొని అవకాశం దొరికిన వెంటనే పిఎల్‌జిఏ బలగాలను కేంద్రీకరించి శత్రు బలగాల విడి యూనిట్లపై లేదా వాటిని విభజించి దాడి చేసి నిర్మూలించాలి, ఆయుధాలు స్వాధీనం చేసుకోవాలి. ఇందుకోసం గెరిల్లా యుద్ధ నియమాలను, సూత్రాలు - రహస్యం, వేగం, దృఢసంకల్పం, స్థల మార్పిడిలతో కూడిన ఆత్మరక్షణ-దాడి ఎత్తుగడలను చొరవతో అమలు చేసి గెరిల్లా యుద్ధాన్ని తీవ్రతరం- విస్తృతం చేద్దాం. ఆత్మరక్షణ, ప్రజాపునాదిని పెంపొందించుకోవడం, స్వీయాత్మక శక్తులను పెంపొందించుకోవడం-సంఘటితపరచుకోవడం, ఉద్యమాన్ని విస్తరించడం, తదితర తక్షణ లక్ష్యాల సాధన కోసం త్యాగనిరతితో పోరాడుతూ ప్రజాయుద్ధాన్ని మరో అడుగు పురోగమింపజేద్దాం. ఇందుకోసం ఈ కింది కర్తవ్యాలను చేపట్టి కృషి చేద్దాం :

## కర్తవ్యాలు

★ మిషన్-2017ను ఓడించండి! విప్లవోద్యమ గడ్డు స్థితిని అధిగమించడం కోసం ఐక్యతా కాంగ్రెస్-9వ కాంగ్రెస్ నిర్దేశించిన కేంద్ర కర్తవ్యం అమలులో భాగంగా ప్రజాయుద్ధంలో



హేమ్లా అంజు (దక్షిణ బస్తర్), రమ్మో (ఆర్‌కెబి), దర్భలో కామ్రేడ్స్ సుక్కి, జోగి, తూర్పు బస్తర్‌లో కామ్రేడ్స్ జగ్‌బత్తి యాదవ్ (సోనీ), రాజ్‌బత్తి; మాడ్‌లో కామ్రేడ్స్ మాలి, కరుణ; బిజెలో కామ్రేడ్ అనుప్రియ (కోయల్-శంఖ్) మొదలైనవారు శత్రు బలగాలతో జరిగిన వివిధ ఎన్‌కౌంటర్లలో వీరోచితంగా పోరాడుతూ అమరులయ్యారు. కొంతమంది మహిళా కామ్రేడ్స్‌ను ఎన్‌కౌంటర్లలో గాయపడి పడిపోయిన స్థితిలో పట్టుకొని లేదా ఇళ్ల వద్ద పట్టుకొని సామూహిక అత్యాచారం చేసి హత్య చేశారు. వీరిలో కొందరు గ్రామీణ మహిళలు కూడా ఉన్నారు.

భారత విప్లవ మహా నాయకులు, పార్టీ సంస్థాపకులు, ఉపాధ్యాయులు కామ్రేడ్స్ చారు మజుందార్, కన్హయ్ చటర్జీతో సహా నక్సల్‌బరీ సాయుధ రైతాంగ విప్లవోద్యమం నుండి నేటి వరకూ అమరులైన వేలాది మంది వీరయోధులందరినీ సంస్మరించుకుంటూ, మనతో భుజం-భుజం కలిపి ప్రజాయుద్ధ సమరాన శత్రువుతో సాహసోపేతంగా పోరాడుతూ ఆశయ సాధనలో గత సంవత్సర కాలంలో అసువులు బాసిన వీరయోధులందరినీ మన పార్టీ 13వ వార్షికోత్సవం సందర్భంగా పేరు పేరునా స్మరించుకుంటూ వినమ్రంగా తలవంచి విప్లవ జోహార్లర్పిద్దాం. ఈ సందర్భంగా అమరుల బంధుమిత్రులకు ప్రగాఢ సంతాపం తెలుపుతూ వీరందరికీ మన పార్టీ అండగా ఉంటుందని కేంద్రకమిటీ హామీ ఇస్తోంది.

ఇదే సందర్భంగా, ప్రపంచ సోషలిస్టు విప్లవాన్ని విజయవంతం చేసే లక్ష్యంతో వివిధ దేశాలలో మావోయిస్టు పార్టీలు, సంస్థలు, గ్రూపుల నాయకత్వంలో సాగుతున్న ఉద్యమాలలో నేలకొరిగిన వీరయోధులకు మన సిసి విప్లవ జోహార్లు అర్పిస్తోంది.

గత సంవత్సర కాలంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న భూస్వామ్య అనుకూల, సామ్రాజ్యవాద అనుకూల, ప్రజావ్యతిరేక సామాజిక, ఆర్థిక, రాజకీయ, సైనిక, సాంస్కృతిక, పర్యావరణ విధానాలకు వ్యతిరేకంగా పార్టీ నాయకత్వంలో ప్రజలు పోరాడారు. ప్రత్యేకించి సామ్రాజ్యవాదుల దన్నుతో అత్యంత దుర్మార్గంగా, క్రూరంగా నడుపుతున్న ఆపరేషన్ గ్రీన్ హంట్‌కు వ్యతిరేకంగా మన పార్టీ నాయకత్వాన పార్టీ క్యాడర్లు, పిఎల్‌జిఏ పోరాట యోధులు, విప్లవ ప్రజా కమిటీలు, విప్లవ-ప్రజాస్వామిక సంస్థలు, దేశ ప్రజలు, ప్రత్యేకించి ఉద్యమ ప్రాంతాల ప్రజలు కొనసాగించిన ప్రతిఘటనా యుద్ధంలో నేలకొరిగిన వీరుల త్యాగాలు అత్యంత విలువైనవీ, త్యాగపూరితమైనవీ, ఆదర్శనీయమైనవీ, అనుకరణీయమైనవీ. వీళ్లు అసమానత, వివక్ష, మనిషిని మనిషి దోచుకునే వీలులేని ఒక నూతన, న్యాయమైన సమాజం కోసం తమ అమూల్యమైన ప్రాణాలు ధారపోశారు. మన పార్టీ 13వ వార్షికోత్సవం సందర్భంగా అమరవీరులు చూపిన బాటలో ముందుకు సాగుతామనీ, ఒక నూతన ప్రపంచ సాధన కోసం వారి ఆశయ పరిపూర్తికై దృఢసంకల్పంతో, త్యాగనిరతితో సాహసోపేతంగా పోరాడుతామనీ బిగిపిడికిళ్లెత్తి ప్రతిన బూనుదాం. అమరుల త్యాగాల ఫలితంగా గత సంవత్సర కాలంలో శత్రు నిర్బంధ క్యాంపెయిన్లను ఎదుర్కొంటూ మనం సాధించిన విజయాలను, అధిగమించాల్సిన

బలహీనతలను చూద్దాం. వాటిని పార్టీ శ్రేణులు, పిఎల్‌జిఏ బలగాలు, విశాల ప్రజారాసుల ముందుంచి, ప్రజాయుద్ధంలో వారందరి క్రియాశీల, సమరశీల పాత్రను పెంపొందిస్తామని ప్రతిజ్ఞ చేద్దాం.

**గత సంవత్సర కాలంలో మన విజయాలు :**

**1) దోపిడీ పాలకవర్గాల విప్లవ ప్రతీఘాతుక యుద్ధాన్ని ప్రతిఘటిస్తూ నిలదొక్కుకుంటున్న ప్రజాయుద్ధం :** కేంద్రంలో బిజెపి మోడీ నాయకత్వంలోని ఎన్‌డిఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు గడిచి అనేక రాష్ట్రాలలో బిజెపి/ఎన్‌డిఏ ప్రభుత్వాలు ఏర్పడడంతో బ్రాహ్మణీయ హిందూ ఫాసిస్టు దాడి దేశవ్యాప్తంగా తీవ్రస్థాయికి చేరుకుంది. ఇందులో భాగంగా సామ్రాజ్యవాద, భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా దృఢంగా పోరాడుతున్న మన పార్టీని, దాని నాయకత్వంలో కొనసాగుతున్న విప్లవోద్యమాన్ని సమూలంగా నిర్మూలించడం కోసం ఎల్‌ఐసి వ్యూహంతో మిషన్ 2016, మిషన్ 2017 పేర్లతో గత సంవత్సర కాలంలో విప్లవోద్యమ ప్రాంతాలన్నిటా తెల్ల బీభత్స (వైట్ టెర్రర్) క్యాంపెయిన్ మరింత తీవ్రతరమైంది. ఫాసిస్టు కిరాయి పోలీసు, కమాండో, పారామిలటరీ బలగాలు పిఎల్‌జిఏ బలగాలపై దాడులు, బూటకపు ఎన్‌కౌంటర్లలో విప్లవకారులపై, ప్రజలపై హత్యాకాండను తీవ్రతరం చేశాయి. కేవలం 2017లో ఇప్పటి వరకూ 78 మంది విప్లవకారులను, ప్రజలను హత్య చేశాయి. గ్రామాలపై పెద్దెత్తున దాడులు చేస్తూ ప్రజల ఆస్తులనూ, పంటలనూ ధ్వంసం చేశాయి. ఇళ్లను తగులబెట్టాయి. బీహార్, ఝార్ఖండ్ రాష్ట్రాలలో మన పార్టీ కార్యకర్తల ఆస్తులను జప్తు చేసుకుంటున్నాయి. ఉద్యమాన్ని అణచివేసేందుకు మహిళలపై అత్యాచారాలను ఒక ఆయుధంగా ఎటువంటి అడ్డూ అపూ లేకుండా వినియోగిస్తున్నాయి. బూర్జువా సంస్కరణలను పెద్దెత్తున అమలు చేస్తూ విప్లవ ప్రజానీకంలో చీలికలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఉద్యమ ప్రాంతాల్లో రాజ్య ఉగ్రవాదాన్ని బయట ప్రపంచం దృష్టికి తీసుకొచ్చేందుకు ప్రయత్నించే విలేకరులపై, నిరసన తెలుపుతున్న ప్రజాస్వామికవాదులపై, సామాజిక కార్యకర్తలపై, మానవహక్కుల కార్యకర్తలపై, మహిళా సంఘాల కార్యకర్తలపై, ప్రొఫెసర్లపై, విద్యార్థులపై, చివరికి ప్రతిపక్ష పార్టీల నాయకులు, కార్యకర్తలపై, ప్రభుత్వ ఉన్నతాధికారులపై సైతం ఫాసిస్టు దాడి కొనసాగిస్తున్నాయి. 'మావోయిస్టులు', 'దేశద్రోహం' పేరుతో క్రూరమైన ఉపా తదితర ఫాసిస్టు చట్టాల కింద వీరిని అరెస్టు చేసి జైళ్లల్లో పెడుతున్నాయి. వివిధ బూర్జువా కోర్టులు విప్లవకారులకు విప్లవ ప్రజానీకానికీ, వారికి అండగా నిల్చిన మేధావులకు, ప్రజాస్వామిక శక్తులకు, వ్యాపారులకు దీర్ఘకాల కఠిన కారాగార శిక్షలు, ఉరిశిక్షలు విధిస్తున్నాయి. ఈ విధంగా విప్లవోద్యమం కొనసాగుతున్న ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, బీహార్, ఝార్ఖండ్, ఒడిశా, పశ్చిమ బంగ్, అసోం, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కేరళ, తమిళనాడు తదితర రాష్ట్రాల్లో తెల్ల భయోత్పాతాన్ని సృష్టిస్తున్నాయి.

శత్రు తెల్ల బీభత్సానికి వ్యతిరేకంగా ఈ సంవత్సర కాలంలో మన పార్టీ నాయకత్వంలో



రెండు వేర్వేరు ఆంబుష్‌లలో 37 మంది సీఆర్‌పీ జవాన్‌లను అంతమొందించి మరో 10 మందిని గాయపర్చిన నేపథ్యంలో మే 8 నాడు కొత్త ఢిల్లీలో కేంద్ర హోం శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన మావోయిస్టు ఉద్యమం కొనసాగుతున్న 10 రాష్ట్రాల ముఖ్యమంత్రుల, పోలీసు ఉన్నతాధికారుల, జిల్లా కలెక్టర్లతో అత్యున్నత స్థాయి సమావేశం జరిగింది. ఇందులో ఆయన 'ప్రతి అంశంలోనూ దూకుడుగా ఉండాలనీ, ఆత్మరక్షణా ధోరణితో వ్యవహరించడం అంతిమంగా ఎదురుదాడి సామర్థ్యాన్ని దెబ్బతీస్తుందనీ' ఉపదేశించాడు. ఈ దూకుడుతనం కేవలం మిలటరీ రంగానికే పరిమితమైనది కాదు. ఇది ప్రధానంగా భావజాల రంగానికి సంబంధించింది. ఇప్పటికే కాషాయ సేన, తమ రాజ్యాంగ యంత్రం నుంచి పూర్తి మద్దతుతో ఈ దాడిని ప్రారంభించింది. ఇందులో భాగంగా 'తెల్లబట్టల' నక్సలైట్లను, అంటే, పౌరహక్కుల, సామాజిక కార్యకర్తలను, ప్రజాస్వామికవాదులను లక్ష్యంగా చేసుకుంటామని కూడా ప్రకటించారు. అంటే ఈ దాడి కేవలం మావోయిజం పైనే లేదు. మొత్తంగా ప్రగతిశీల భావాలపైనా, చివరకు ఉదారవాద ప్రజాస్వామిక ఆలోచనలపైనా కూడా కొనసాగుతున్నది. వాళ్ల ఈ దూకుడుతనాన్ని చూస్తే 'నామమాత్రపు పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి' కూడా నూకలు చెల్లుతాయని స్పష్టమవుతున్నది.

దేశంలో మన పార్టీ నేతృత్వంలో కొనసాగుతున్న ప్రజాయుద్ధం అనేక ఆటుపోట్లనూ, ఎగుడుదిగుళ్లనూ, కష్టనష్టాలను, మలుపులను-మెలికలనూ అధిగమిస్తూ ముందుకు సాగుతుండడంతో దేశ ప్రజల ముందు ఒక ప్రత్యామ్నాయ విప్లవ మార్గం అభివృద్ధి చెందుతున్నది. దీన్ని భారత దోపిడీ పాలకవర్గాలు అత్యంత ప్రమాదకరమైనదిగా భావిస్తున్నారు. సామ్రాజ్యవాద ప్రాయోజిత విప్లవ ప్రతీఘాతుక ఎల్‌ఐసి వ్యూహంతో విప్లవోద్యమాన్ని సమూలంగా నిర్మూలించే పథకాన్ని రూపొందించారు. ఇందులో భాగంగా మే 8 సమావేశంలో ఉద్యమ ప్రాంతాలలో భారత సైన్యాలను మోహరించే ప్రసక్తి లేదంటూనే సైనికాధికారుల మార్గదర్శకత్వంలో ఉద్యమ నిర్మూలనా పథకాలను రూపొందించారు. ఇందులో భాగంగానే సీఆర్‌పీఎఫ్ (ఎల్.డబ్ల్యు.ఇ.) సెంట్రల్ జోన్ కమాండ్ సెంటర్‌ను కలకత్తా నుండి రాయపూర్‌కు మార్చాలని; యూనిఫైడ్ కమాండ్లను జిల్లా స్థాయి వరకు ఏర్పరచి టాక్టికల్-ఆపరేషనల్ లెవల్‌లో కమాండ్లను పటిష్టం చేయాలని; రాష్ట్ర-కేంద్ర బలగాల మధ్య సమన్వయాన్ని మెరుగ్గా కొనసాగించడానికి కమిటీని ఏర్పరచాలని; రాయపూర్‌లో ఉన్న నక్సల్ ప్రత్యేక డీజీ కార్యాలయాన్ని జగదల్‌పూర్ (బస్తర్)కు మార్చాలని; ఇంటెలిజెన్స్ వ్యవస్థను మరింత విస్తరించి పటిష్టం చేయాలని; ప్రత్యేకించి హ్యూమన్ మరియు ఎలక్ట్రానిక్ ఇంటెలిజెన్స్‌ను పటిష్టపరచాలని; ఎలక్ట్రానిక్ వ్యవస్థ (యుఏవిలు, సాటిలైట్స్, జిపిఎస్‌లు, థర్మల్ ఇమేజింగ్, ఇన్‌ఫ్రారెడ్ టెక్నాలజీ, సిసిటివి కెమెరాలు, రాడార్లు తదితరాల) ద్వారా రియల్‌టైం ఇంటెలిజెన్స్ సేకరణతో పాటు ఆపరేషన్స్‌లో ఈ వ్యవస్థను శక్తివంతంగా ఉపయోగించుకోవాలని; ఎయిర్ ఫోర్స్‌ను ఆపరేషన్స్‌లో కూడా

ప్రభుత్వాలు ప్రభుత్వ సాయుధ బలగాలను ప్రయోగించి క్రూరమైన దమనకాండను అమలు చేస్తున్నాయి. ఈ ప్రజా వ్యతిరేక, నిరంకుశ విధానాలను వ్యతిరేకించిన సంస్థలపై, మేధావులపై 'ఉపా' తదితర ఫాసిస్టు చట్టాలను ప్రయోగించి జైళ్లల్లో కుక్కుతున్నాయి. దేశంలో పోరాడుతున్న ప్రతి పీడిత వర్గమూ, సెక్షనూ, జాతీ తీవ్ర నిర్బంధానికి గురవుతున్నది.

కశ్మీర్, నాగాలాండ్, మణిపూర్, అసోం ప్రజలు జాతులకు స్వయంనిర్ణయాధికారంతో సహా విడిపోయే హక్కు కోసం, బోడో, గూర్ఖా ప్రజలు ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడుతున్నారు. గత సంవత్సరం జులైలో భారత సైనిక బలగాలు హిజ్బుల్ ముజాహిద్దీన్ సంస్థకు చెందిన బుర్హాన్‌వానిని కాల్చి చంపినప్పటి నుంచి తీవ్రతరమైన వర్తమాన కశ్మీర్ జాతి విముక్తి పోరాట వెల్లువ ఇప్పటికీ కొనసాగుతున్నది. కశ్మీర్ ప్రజలు 'రాళ్ల'తో భారత సైనిక, పారామిలిటరీ బలగాలను ఎదుర్కొంటూ కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలను బెంబేలెత్తిస్తున్నారు. ఈ సంవత్సర కాలంగా కశ్మీర్ విద్యార్థినీ విద్యార్థులు కూడా అత్యంత సమరశీలంగా ఇందులో భాగమయ్యారు. ఈశాన్య భారతంలోని జాతి విముక్తి పోరాట సంస్థలు తిరిగి సంఘటితపడి, ఐక్యసంఘటనగా ఏర్పడి భారత విస్తరణవాదులకు వ్యతిరేకంగా పోరాడుతున్నాయి. మోడీ ప్రభుత్వం జాతి విముక్తి పోరాటకారులను, ప్రత్యేకించి కశ్మీర్‌లో పెద్దెత్తున ఊచకోత కోస్తూ ఆ పోరాటాలను రూపుమాపడానికి తీవ్ర అణచివేతను కొనసాగిస్తున్నది. ఇటీవల కశ్మీర్ స్వయంప్రతిపత్తికి చివరి ఆసరాగా ఉందనుకుంటున్న 'ఆర్టికల్ 35 ఏ'ను రద్దు చేసేందుకు కూడా పూనుకుంటున్నది. దీనికి వ్యతిరేకంగా కశ్మీర్ ప్రజలలో తీవ్రమైన ఆక్రోశం పెల్లుబుకుతోంది. అక్కడి రాజకీయ పార్టీలు కూడా దీన్ని వ్యతిరేకిస్తున్నాయి. గూర్ఖాలాండ్ కోసం 57 రోజుల నుంచి నిరవధిక బంద్ కొనసాగుతున్నది. రాష్ట్ర ప్రభుత్వం పెద్దెత్తున పోలీసు బలగాలను మోహరించినా, సైన్యాన్ని రప్పించినా నిషేధాజ్ఞలు, అరెస్టులు, భాష్పవాయువు ప్రయోగాలు జరిపినా, కాల్పులు జరిపి ప్రజలపై హత్యాకాండకు దిగినా వీర గూర్ఖా ప్రజలు సమరశీలంగా పోరాడుతున్నారు.

దేశంలో మహిళలపై అత్యాచారాలు రోజు రోజుకూ తీవ్రతరమవుతున్నాయి. వెలుగులోకి వచ్చిన లెక్కల ప్రకారం దేశంలో ప్రతి మూడు నిమిషాలకు ఒక మహిళపై హింస జరుగుతున్నది. వరకట్న సమస్య వల్ల ప్రతి సంవత్సరం 8 వేల మంది మహిళలు మరణిస్తున్నారు, 50 వేల అత్యాచార ఘటనలు జరుగుతున్నాయి, 40 వేల మంది మహిళలు అపహరణకు గురవుతున్నారు. యాసిడ్ దాడులు, బాల్య వివాహాలు, వేశ్యావృత్తిలోకి నెట్టడం, భ్రూణ శిశువులను-చిన్న వయస్సు ఆడపిల్లలను చంపడం మొదలైనవి పెద్దెత్తున భూస్వామ్య, సామ్రాజ్యవాద సంస్కృతి పెచ్చరిల్లిపోతున్న కారణంగానే జరుగుతున్నాయి. వీటికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా మహిళల, ప్రజాస్వామిక ఉద్యమాలు జరుగుతున్నాయి.

## ప్రియమైన కామ్రేడ్స్!

మన ప్రజా గెరిల్లాలు ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలో మార్చి, ఏప్రిల్ మాసాలలో జరిపిన



ప్రజా ప్రతిఘటన, పిఎల్‌జిఏ, ప్రజా మిలీషియా బలగాల ప్రతిఘటన కొనసాగింది. గ్రామాలపై పోలీసు, పారామిలటరీ బలగాలు సాగిస్తున్న విధ్వంసకాండకు, అమాయక ప్రజలపై సాగిస్తున్న హత్యాకాండకు, బూటకపు ఎన్‌కౌంటర్లకు, మహిళలపై సామూహిక అత్యాచారాలకు, హత్యలకు వ్యతిరేకంగా చట్టబద్ధ-చట్టవ్యతిరేక రూపాల్లో ప్రజలు ఎక్కడికక్కడ ప్రతిఘటిస్తున్నారు. ప్రజా విముక్తి గెరిల్లా సైన్యం విప్లవ ప్రజానీకం మద్దతుతో ఎత్తుగడల ఎదురుదాడి క్యాంపెయిన్లను, చర్యలను నిర్వహించింది. ముంగారు గుమ్మి-సుంకి ఆంబుష్ (కోరాపుట్, ఒడిశా), భావే ఆంబుష్-1, భావే ఆంబుష్-2 (రాజనాంద్‌గావ్, ఛత్తీస్‌గఢ్), చెర్లీ ఆంబుష్ (బీజాపూర్, ఛత్తీస్‌గఢ్), తుమ్డివాల్ ఆంబుష్ (కొండగావ్, ఛత్తీస్‌గఢ్), హరియల్ ఆంబుష్ (బీజాపూర్, ఛత్తీస్‌గఢ్), కొత్తచెరువు-బెజ్జి ఆంబుష్ (సుక్మా, ఛత్తీస్‌గఢ్), బుర్గుం పహాడ్ కౌంటర్ దాడి (దంతేవాడ, ఛత్తీస్‌గఢ్), బుర్కపాల్ ఆంబుష్ (సుక్మా, ఛత్తీస్‌గఢ్), కారంపల్లి మైన్‌ప్రూఫ్ వాహనంపై ఆంబుష్ (గడ్చిరోలి, మహారాష్ట్ర), పోఖరీ ఆంబుష్ (కంధమాల్, ఒడిశా), తొండమర్క కౌంటర్ దాడి (సుక్మా, ఛత్తీస్‌గఢ్), చిన్న బొడ్కెల్ ఆంబుష్ (సుక్మా, ఛత్తీస్‌గఢ్) వంటి చోట్ల చెప్పుకోదగిన స్థాయిలో శత్రు బలగాలను దెబ్బతీసింది. విప్లవోద్యమ ప్రాంతాల్లో మనకు యుద్ధ సామగ్రి అందకుండా శతృవు సప్లయి మార్గాలను మూసివేసిన స్థితిలో స్థానిక వనరులతో, పరిమిత వనరులతో గెరిల్లాయుద్ధాన్ని సాగిస్తూ కేవలం గత 10 నెలల కాలంలో ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, బీహార్, ఝార్ఖండ్, ఏఓబి, ఒడిశా, తెలంగాణా, పశ్చిమ బంగ్, పశ్చిమ కనుమలు మొదలైన రాష్ట్రాలలో వివిధ గెరిల్లాజోన్లు, ఎర్రప్రతిఘటనా ప్రాంతాల్లో సుమారు 170 గెరిల్లా దాడులను పిఎల్‌జిఏ నిర్వహించింది. ఈ గెరిల్లా దాడుల్లో 85 మందికి పైగా పోలీసులు మరణించగా, సుమారు 140 మంది పోలీసులు గాయపడ్డారు. సుమారు 80 మంది ప్రజా శత్రువులు, ప్రజా వ్యతిరేక రాజకీయ నాయకులు, విప్లవ ప్రతీఘాతకులు, ఇన్‌ఫార్మర్లు-కోవర్టులు మట్టిగరిచారు. పిఎల్‌జిఏ నిర్వహించిన ఈ ఎత్తుగడల ఎదురుదాడి చర్యలు ప్రత్యేకించి బుర్కాపాల్ ఆంబుష్ దోపిడీ పాలకవర్గాలలో కలవరం సృష్టించాయి.

**2) పెరిగిన ప్రజా ఉద్యమాలు, ఐక్య కార్యాచరణ కార్యకలాపాలు :** ఉద్యమ ప్రాంతాలంతటా ఐక్యసంఘటనా కార్యకలాపాలు పెరిగాయి. విస్థాపన సమస్యకు వ్యతిరేకంగా, రాజ్యహింసకు వ్యతిరేకంగా, ఆపరేషన్ గ్రీన్ హంట్‌కు వ్యతిరేకంగా, బ్రాహ్మణీయ హిందూ ఫాసిజానికి వ్యతిరేకంగా మన పార్టీ చేపట్టిన ఐక్య కార్యాచరణ కార్యకలాపాలలో ఆదివాసీ, ఆదివాసేతర రైతాంగం, విద్యార్థులు, మేధావులు, కార్మికులు, మహిళలు, కళాకారులు పోరాడుతున్నారు. కామ్రేడ్స్ కుప్పు దేవరాజ్, అజితల బూటకపు ఎన్‌కౌంటర్‌కి నిరసనగా కేరళ, తమిళనాడు, కర్నాటకలలో అనేక ప్రజాసంఘాల నాయకత్వంలో పీడిత ప్రజలు పెద్దెత్తున కదిలి పోలీసు బలగాలకు వ్యతిరేకంగా మిలిటెంట్‌గా పోరాడారు. రాజ్యహింస, ఆపరేషన్ గ్రీన్ హంట్‌కు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా అనేక ర్యాలీలు, సభలు, పోరాటాలు జరిగాయి. ఉద్యమ ప్రాంతాల్లో

సాయుధ ప్రతిఘటన, బంద్‌లు, నిరసన దినాలు నిర్వహించబడినాయి. గోరక్ష పేరుతో రోజు రోజుకూ తీవ్రతరమవుతున్న బ్రాహ్మణీయ హిందూ ఫాసిజానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ప్రజలు ఉద్యమిస్తున్నారు. వీటికి మన పార్టీ మద్దతు నిస్తున్నది. విప్లవోద్యమ ప్రాంతాల్లో హిందూ సంఘ్ పరివార్ సాగిస్తున్న ఫాసిస్టు చర్యలకు వ్యతిరేకంగా ప్రజలను పార్టీ సంఘటితం చేస్తున్నది. ఐక్యసంఘటన వేదికలు నిర్మించి పోరాడుతున్నది. ఈ పోరాటాల ద్వారా అశేష ప్రజానీకం, ముఖ్యంగా నవతరం మన రాజకీయాలతో ప్రభావితమవుతూ మన సంబంధాల్లోకి వస్తున్నది. ఈ మొత్తం పోరాటాలు పార్టీకి నూతన అనుభవాలను అందించాయి.

**3) విస్థాపన వ్యతిరేక పోరాటాలు :** రాజ్యం దన్నుతో సామ్రాజ్యవాదులు, దళారీ నిరంకుశ పెట్టుబడిదారులు వనరుల దోపిడీ కోసం గనుల తవ్వకాలు, పెద్ద డ్యాములు, అభయారణ్యాలు, మెగా స్టీల్ ప్లాంట్లు, థర్మల్ విద్యుత్ ప్లాంట్లు, ఓపెన్ కాస్ట్ గనుల తవ్వకాలు, రైలు మార్గాల నిర్మాణం వంటి అనేక భారీ ప్రాజెక్టులను, పరిశ్రమలను స్థాపిస్తున్నారు. జల్-జంగల్-జమీన్ నుంచి ప్రజలను విస్థాపితం చేస్తున్నారు. దీనికి వ్యతిరేకంగా మన పార్టీ నాయకత్వంలో ప్రజలు, పీఎల్‌జీఏ సమైక్యంగా నిలిచారు. అనేక ప్రజా పోరాటాలు, ప్రజా ప్రతిఘటన చర్యలు, గెరిల్లాయుద్ధం తదితర రూపాల్లో ప్రజాయుద్ధం కొనసాగింది. ఛత్తీస్‌గఢ్‌లోని కువ్వేమారి గనులు, డిలిమిలి ప్రాజెక్టు, అభయారణ్యాలకు వ్యతిరేకంగా, ఝార్ఖండ్‌లో ఛోటానాగపూర్ టెనన్సీ యాక్ట్ (సిఎన్‌టి), సంతాల్ పరగణా టెనన్సీ యాక్ట్ (ఎస్‌పిటి)లలో ఆ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న సవరణలకు, ఇతర గనులకు, ప్రాజెక్టులకు వ్యతిరేకంగా, మహారాష్ట్రలో సూర్జాగఢ్ తదితర గనులకు వ్యతిరేకంగా, తెలంగాణలో ఓపెన్ కాస్ట్ గనులు, పోలవరం ప్రాజెక్టుకు వ్యతిరేకంగా, ఆంధ్రప్రదేశ్‌లో విశాఖ బాక్సైట్‌కు, ఒడిశాలో వివిధ గనులకు, అభయారణ్యాలకు వ్యతిరేకంగా, కేరళ, తమిళనాడులో వివిధ అభయారణ్యాలకు వ్యతిరేకంగా పోరాటాలు కొనసాగాయి. ప్రజా ప్రతిఘటనా చర్యలలో కోట్లాది రూపాయల బహుళజాతి కంపెనీల, వారి దళారీ నిరంకుశ బూర్జువా వర్గ కంపెనీల ఆస్తులు ధ్వంసమయ్యాయి. ఉద్యమ ప్రాంతాలకు వెలుపల విస్థాపన వ్యతిరేక పోరాటాలకు పార్టీ పరోక్షంగా మద్దతునిచ్చింది. వివిధ ప్రజా ప్రతిఘటనా వేదికలను సంఘటితం చేసేందుకు తోడ్పడింది. ఫలితంగా దేశవ్యాప్తంగా సామ్రాజ్యవాద బహుళజాతి కంపెనీలు, వారి దళారీలకు వ్యతిరేకంగా విస్థాపన వ్యతిరేక పోరాటాలు కొనసాగాయి. దీని వల్ల ఛత్తీస్‌గఢ్‌లోని లోహండిగూడా, ధుర్లీలలో టాటా, ఎస్సార్ల స్టీల్ ప్లాంట్లు, ఒడిశాలో పోస్కో ప్రాజెక్టు, ఆంధ్రప్రదేశ్‌లో విశాఖ బాక్సైట్ తదితర చోట్ల వివిధ గనుల, ప్రాజెక్టుల పనులు నిలిచిపోయాయి. కొన్ని ప్రాజెక్టులను దోపిడీ పాలకవర్గాలు తమ ప్రభుత్వ కిరాయి పోలీసు, పారామిలటరీ బలగాల ద్వారా బలవంతంగా తెరిపిస్తున్నాయి/వాటిలో పనులు కొనసాగేలా పశు బలాన్ని ప్రయోగిస్తున్నాయి. ఈ విధంగా మన పార్టీ నాయకత్వంలో సాగిన విస్థాపన వ్యతిరేక పోరాటాలు దేశవ్యాప్త విస్థాపన వ్యతిరేక పోరాటాలకు సరైన మార్గాన్ని చూపిస్తున్నాయి.



లొంగదీసుకోవడం; ప్రతిపక్ష రాజకీయ పార్టీలను దెబ్బతీయడం తప్ప మరొకటి కాదు.

కేంద్రంలోనే కాకుండా అనేక రాష్ట్రాల్లో బిజెపి నేతృత్వంలో ఎన్‌డిఏ అధికారంలోకి రావడంతో సంఘ్ పరివార్ దూకుడుతనం మరింతగా పెరిగింది. మొదట భారతదేశాన్ని కాంగ్రెస్ రహితంగా చేస్తానన్న మోడీ, ప్రస్తుతం దేశంలో ఎటువంటి పార్లమెంటరీ ప్రతిపక్షం లేకుండా చేయడంపై కేంద్రీకరించాడు. వివిధ రాష్ట్రాలలో ప్రతిపక్షాల నేతృత్వంలో ఉన్న ప్రభుత్వాలను పడగొట్టడం, వారి నాయకులను నయాన-భయాన లొంగదీసుకోవడం, కొనేయడం, రహస్య అవకాశవాద ఒప్పందాలను కుదుర్చుకోవడం, లొంగని వారిపై ఇంటెలిజెన్స్ యంత్రాంగాన్ని వినియోగించి, పోలీసు బలగాలను ప్రయోగించి దాడులు చేయడం, అక్రమ కేసుల్లో ఇరికించడం చేస్తున్నాడు.

రోజు రోజూ దేశ ప్రజలపై పెరుగుతున్న బ్రాహ్మణీయ హిందూ ఫాసిస్టు దాడిని తిప్పికొట్టేందుకు దేశవ్యాప్తంగా విప్లవ, ప్రజాస్వామ్య, లౌకిక, దేశభక్తయుత శక్తులు పలు ఐక్య వేదికలపై సమైక్యమవుతున్నాయి. ఉత్తరప్రదేశ్‌లోని దాదరి నుండి మొదలుకుని సాహరన్‌పూర్, గుజరాత్‌లోని ఉనా, రాజస్థాన్‌లోని అల్వార్ వరకూ సాగిన ఈ దాడుల నేపథ్యంలో దళితులు, ముస్లింలతోపాటు ఆదివాసీ, ఇతర పీడిత కులాలకు చెందిన శక్తులు ఉనాలో సంఘటితమై హిందూ మతోన్మాదాన్ని ఎదుర్కొనేందుకు కార్యాచరణ పథకాన్ని రూపొందించుకున్నాయి. కార్మికులు, రైతులు, విద్యార్థులు, యువజనులు, మహిళలు, మేధావులు, ప్రొఫెసర్లు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, డాక్టర్లు, హెల్త్ వర్కర్లు, నిరుద్యోగులు పోరాడుతున్నారు. ఢిల్లీలో రాంజస్ కాలేజీలో ప్రగతిశీల విద్యార్థులపై హిందూ సంఘ్ పరివార్ చేసిన దాడులకు వ్యతిరేకంగా 14 రాష్ట్రాల్లోని విశ్వవిద్యాలయాల్లో, కళాశాలల్లో పెద్దెత్తున లేచిన విద్యార్థుల-ప్రొఫెసర్ల ఐక్య ఉద్యమం ఇందుకు నమూనాగా నిలుస్తుంది.

మోడీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా వామపక్ష ట్రేడ్ యూనియన్ల నాయకత్వంలో దేశవ్యాప్తంగా గత సంవత్సరం సెప్టెంబర్‌లో 15 కోట్ల మందికి పైగా కార్మికులు దేశవ్యాప్త సమ్మె చేశారు. ఈ సంవత్సరం ఫిబ్రవరి 28న 10 లక్షల మంది ప్రభుత్వ రంగ బ్యాంకు ఉద్యోగులు కార్మిక చట్టాల సంస్కరణలతో పాటు ఔట్‌సోర్సింగ్ వంటి ఇతర ప్రజా వ్యతిరేక ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ సాధారణ సమ్మె చేశారు. మిలిటెంట్‌గా సాగుతున్న కార్మికోద్యమాలకు నాయకత్వం లేకుండా దెబ్బతీసేందుకు పాలక వర్గాలు ప్రయత్నిస్తున్నాయి. కొద్ది నెలల క్రితమే మారుతీ సుజుకీ కంపెనీలో కార్మిక నాయకత్వాన్ని జైళ్లల్లోకి నెట్టి వారికి జీవిత ఖైదు విధించారు. కార్మికవర్గం దీన్ని సమైక్యంగా తిప్పికొట్టాల్సిన అవసరం ఉంది.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రైతాంగ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా రైతాంగం వివిధ రూపాల్లో పోరాడుతున్నారు. పంజాబ్, తమిళనాడు, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, గుజరాత్, ఉత్తర ప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ ఇలా అనేక రాష్ట్రాల్లో రైతులు బ్యాంకు రుణాల మాఫీ, గిట్టుబాటు ధరలు, సబ్సిడీలను డిమాండ్ చేస్తూ మిలిటెంట్ పోరాటాలు చేస్తున్నారు. వీరిపై

సెక్షన్లపై హత్యాకాండలు చేస్తూ అడ్డూఆపూ లేకుండా అత్యాచారాలకు పాల్పడుతున్నాయి. గ్రామాల పేర్లనూ, రైల్వేస్టేషన్ల పేర్లనూ హైందవీకరణ చేస్తున్నాయి. ఉదాహరణకు, బీహార్‌లో షేర్‌పురాను శివపురిగా, మొగల్‌సరాయి రైల్వేస్టేషన్‌ను దీన్‌దయాళ్ ఉపాధ్యాయ రైల్వేస్టేషన్‌గా మార్చారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా గోవధను నిషేధించడం, అయోధ్యలో రామాలయాన్ని నిర్మించడం మోడీ ప్రభుత్వ ఎజెండాలో ఉన్నది. సుప్రీం కోర్టు సైతం రెండు పక్షాలు రాజీపడితే మంచిదనే కాలంచెల్లిన సలహాను ఇవ్వడంతో, ఇప్పటి వరకూ సుప్రీం కోర్టు నిర్ణయాన్ని శిరసావహిస్తామన్న సంఘ్ పరివార్, చొరవను తన చేతిలోకి తీసుకొని కుట్రపూరితంగా బాబ్రీ మసీదు కేసులో పోరాడుతున్న ముస్లిములలో షియా, సున్నీల మధ్యనే చిచ్చుపెడుతూ వారిలో తన తొత్తులను సృష్టిస్తున్నది. న్యాయవ్యవస్థను కాషాయీకరణ చేయడానికి తీవ్రంగా ప్రయత్నిస్తూ తన ఫాసిస్టు పాలనకు చట్టబద్ధత కల్పించడానికి పూనుకుంది.

దేశంలో నెలకొని ఉన్న ఈ పరిస్థితుల కారణంగా సామ్రాజ్యవాద అనుకూల, పచ్చి దేశద్రోహకర విధానాలతో, కాలం చెల్లిన ప్రగతి నిరోధక విధానాలతో బ్రాహ్మణీయ హిందూ ఫాసిజం పీడిత వర్గాలకు, జాతులకు, పీడిత సాంఘిక సముదాయాలకు ఉమ్మడి శత్రువుగా తయారయింది. దీనికి వ్యతిరేకంగా వివిధ రూపాలలో ప్రజా ప్రతిఘటన పెంపొందుతున్నది. ఇది మన దేశ రాజకీయాల్లో గత మూడు సంవత్సరాలలో జరిగిన నూతన పరిణామం.

ఇటీవల హిందూ ఫాసిస్టు మోడీ నేతృత్వంలోని ఈ సంఘ్ పరివార్ ముఠా దేశంలో మారిన పరిస్థితులకు అనుగుణంగా సిద్ధాంతాన్ని మార్చుకోవాలనీ, 2022 కల్లా టెర్రరిజాన్ని, మత ఛాందసవాదాన్ని, కులతత్వాన్ని నిర్మూలించాలనీ, దేశ అభివృద్ధి కోసం 'నూతన భారత నిర్మాణం' చేయాలనీ, దేశంలో పేదరికాన్నీ, పౌష్టికాహార లోపాన్నీ, అవినీతి రూపుమాపాలనీ అంటూ 'కరేంగే, కర్ కే రహేంగే' అనే నినాదాన్ని ఇచ్చింది. 'సంకల్ప్ సే సిద్ధ్' అనే ప్రచార క్యాంపెయిన్‌ను పెద్దెత్తున ప్రారంభించింది. అవినీతిని నిర్మూలించే పేరుతో పెద్దనోట్లను రద్దుచేసి ప్రజల సొమ్మునంతటినీ దౌర్జన్యపూరితంగా భారీయెత్తున కొల్లగొట్టి బ్యాంకుల్లో జమ చేయించి బహుళజాతి కంపెనీల, బడా నిరంకుశ బూర్జువా వర్గ ప్రయోజనాల్ని నెరవేర్చిన ఈ ముఠా, సామ్రాజ్యవాద అనుకూల ప్రపంచీకరణ విధానాలను అనుసరిస్తూ పేద, మధ్య తరగతి ప్రజానీకాన్ని, రైతాంగాన్ని, చిన్న వ్యాపారస్థుల-పెట్టుబడిదారుల బతుకుల్ని దుర్భరం చేస్తున్న ఈ ముఠా అత్యంత మోసపూరిత నినాదాలతో, పథకాలతో ప్రజలను మరోసారి దగా చేయాలని చూస్తున్నది. నిజానికి నేడు ఈ ముఠా చేపడుతున్న ఈ క్యాంపెయిన్ ప్రధాన లక్ష్యం హిందూ ఫాసిస్టు రాజ్యాన్ని స్థాపించడం; మావోయిస్టు ఉద్యమాన్నీ, కశ్మీర్, ఈశాన్య జాతుల విముక్తి పోరాటాలను రూపుమాపడం; ఇస్లాం, క్రైస్తవ తదితర మత మైనారిటీలను, ఆదివాసీ ఉద్యమ శక్తులను తుడిచిపెట్టడం; బ్రాహ్మణీయ హిందూ ఫాసిజాన్ని ప్రతిఘటించే శక్తులను, అన్ని విప్లవ, ప్రజాస్వామిక శక్తులను, పీడిత కులాల ప్రజలు, ఆదివాసులు తదితర పీడిత సెక్షన్లను



సామ్రాజ్యవాద వ్యతిరేక, దళారీ నిరంకుశ బూర్జువావర్గ వ్యతిరేక పోరాటాలను నడపడంలో మనకు మంచి అనుభవాల్ని అందిస్తున్నాయి.

**4) సత్ఫలితాలు ఇస్తున్న బోల్షివీకరణ క్యాంపెయిన్ :** మన పార్టీ చేపట్టిన బోల్షివీకరణ కేంపెయిన్ ఆశించిన దిశలో ఒక మేరకు సత్ఫలితాలను ఇస్తున్నది. దీంతో పాటు వివిధ స్థాయిల్లో నిర్వహిస్తున్న ఫీల్డ్ ట్రైనింగ్, నాయకత్వ శిక్షణా కార్యక్రమం (ఎల్‌టిపి), మిలటరీ నాయకత్వ శిక్షణా కార్యక్రమం (ఎంఎల్‌టిపి) ఉద్యమం గడ్డు పరిస్థితిని అధిగమించేందుకు తోడ్పడుతున్నాయి. మహత్తర కార్మికవర్గ సాంస్కృతిక విప్లవం, మహత్తర నక్సల్బరీ 50వ వార్షికోత్సవాల సందర్భంగా ఆ అనుభవాలను మొత్తం పార్టీకీ, ప్రజలకూ అందించడం, శిక్షణ గరపడం జరిగింది. పిఎల్‌జిఏలో పార్టీ నాయకత్వాన్ని పటిష్టం చేసుకునేందుకు వివిధ గెరిల్లాజోన్లలో రాజకీయ-సైనిక శిక్షణా క్యాంపులు జరిగాయి. ఈ విధంగా కొన్ని రాష్ట్రాలు/స్పెషల్ జోన్లలో ఈ కేంపెయిన్ పూర్తి కాగా, మరికొన్ని రాష్ట్రాలు/స్పెషల్ ఏరియాల్లో కొనసాగుతున్నది. ఈ కేంపెయిన్ ద్వారా వస్తున్న అనుభవాలతో పార్టీని బోల్షివీకరించే విధంగా నిరంతరం ఆచరణను కొనసాగించాల్సిన అవసరం ఉంది. దీన్ని దృష్టిలో ఉంచుకొని పై నుంచి కింది వరకూ పార్టీ శ్రేణులు దృఢ సంకల్పంతో కార్యాచరణను కొనసాగిస్తున్నాయి. గత సంవత్సరం రాష్ట్ర/స్పెషల్ జోన్/స్పెషల్ ఏరియాల నుంచి ఏరియా స్థాయి వరకూ నిర్వహించుకున్న ప్లీనాల్లో చేపట్టిన నిర్ణయాలను, ఎత్తుగడలను దృఢంగా అమలు చేసే విధంగా కార్యాచరణను రూపొందించుకొని అమలు చేస్తున్నాయి.

**5) సామాజిక పరిశీలన, వర్గ విశ్లేషణ :** మారుతున్న సామాజిక పరిస్థితులకు అనుగుణంగా ప్రజాయుద్ధ ఎత్తుగడలను అభివృద్ధి చేసుకునే లక్ష్యంతో పార్టీ నాయకత్వ శ్రేణులు గత సంవత్సరం చేయగా మిగిలిన మరికొన్ని రాష్ట్ర/స్పెషల్ జోన్/స్పెషల్ ఏరియాల్లోని పార్టీ కమిటీలు ఈ సంవత్సరం సామాజిక పరిశోధన, వర్గ విశ్లేషణను నిర్వహించాయి. పార్టీ వ్యూహం-ఎత్తుగడలకు, నిర్దిష్ట పరిస్థితులకు అనుగుణంగా నూతన ఎత్తుగడలను రూపొందించుకుంటున్నాయి. వాటిని అమలు చేసేందుకు పార్టీని, పిఎల్‌జిఏను, వివిధ స్థాయిల విప్లవ ప్రజా కమిటీలను, విప్లవ ప్రజా సంఘాలను సంఘటితం చేసే క్యాంపెయిన్, ఎడ్యుకేషన్ క్యాంపెయిన్‌లతో సహా నిర్దిష్ట పథకాలను తయారు చేసుకొని అమలు చేస్తున్నాయి.

**6) సాయుధ విప్లవ వ్యవసాయ సంస్కరణ కార్యక్రమం :** పార్టీ నాయకత్వంలో భూస్వామ్య వ్యతిరేక పోరాటాల్లో భాగంగా వివిధ రాష్ట్రాలలో ప్రజలు భూ ఆక్రమణ పోరాటాలు నిర్వహించారు. భూస్వాముల నుంచి స్వాధీనం చేసుకున్న భూములను భూమిలేని పేదరైతులకు పంపిణీ చేశారు. దోపిడీ వర్గాల అధికారాన్ని కూలదోసిన చోట గ్రామ, ఏరియా, డివిజన్ స్థాయి ఆర్‌పిసిలను నిర్మాణం చేస్తూ, వాటిని అభివృద్ధి చేస్తూ వ్యవసాయ విప్లవ సంస్కరణలు అమలు చేశారు. విప్లవ ప్రజలు తీవ్రమైన శత్రు దాడుల మధ్యనే, వాటిని ప్రతిఘటిస్తూ విప్లవ సంస్కరణలను

అమలు చేస్తున్నారు. బీజరూపంలో ప్రత్యామ్నాయ నూతన ప్రజాస్వామిక ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి చేస్తున్నారు. గెరిల్లా బేస్‌లను నిలబెడుతున్నారు. అయితే తీవ్ర శత్రుదాడిలో కొన్ని గెరిల్లా బేస్‌లు బలహీనపడ్డాయి.

**లోపాలు–బలహీనతలు–పరిమితులను అధిగమిద్దాం**

- **నష్టాలను తగ్గించుకోవాలి.** మన పార్టీకి చెందిన వివిధ స్థాయిల నాయకత్వాన్ని నిర్మూలించడం ద్వారా విప్లవాన్ని అణచివేయాలని దోపిడీ పాలకవర్గాలు కుట్ర చేస్తున్నాయి. దీన్ని ఓడించాలి. విప్లవోద్యమంలో ప్రాణత్యాగం అవసరమే అయినప్పటికీ ప్రజాయుద్ధంలో విప్లవ శక్తులు వీలైనంత వరకూ అనవసర నష్టాలను, అనివార్యం కాని నష్టాలను తగ్గించుకొని తమ బలగాలను పరిరక్షించుకుంటూ శత్రు బలగాలను వీలైనంత వరకూ దెబ్బతీయడం ద్వారానే బలహీనమైన స్థితి నుంచి బలమైన శక్తిగా అభివృద్ధి కాగలుగుతాయి. తద్వారానే విప్లవాన్ని విజయవంతం చేయగలుగుతాయి.
- **శత్రువు అవలంబిస్తున్న కౌంటర్ గెరిల్లా ఎత్తుగడలను అర్థం చేసుకోవడంలో లోపాలను సరిదిద్దుకోవాలి.** శత్రువు ఎల్ఐసి వ్యూహం–ఎత్తుగడలతో నిరంతరం తన బలగాలను తర్ఫీదు చేస్తున్నాడు. దీనికి అనుగుణంగా ఎప్పటికప్పుడు వాడి ఎత్తుగడలలో వేగంగా మార్పులు తీసుకొస్తున్నాడు. వేగంగా మారే ఈ ఎత్తుగడలను మన పార్టీ కమిటీలు లోతుగా అధ్యయనం చేయకపోవడం వల్ల శత్రు బలాన్ని, బలహీనతలను అర్థం చేసుకోలేక పోతున్నాయి. కనుక అవి శత్రు ఎత్తుగడలను ఎప్పటికప్పుడు అధ్యయనం చేసి వాటిని తిప్పికొట్టే ఎత్తుగడలను రూపొందించుకోవాలి. వాటికి అనుగుణంగా పార్టీ శ్రేణులను, పిఎల్‌జిఏ బలగాలను తర్ఫీదు చేసుకొని విజయవంతంగా కార్యాచరణను కొనసాగించాలి.
- **కోవర్టులను, ప్రతీఘాతకులను గుర్తించడంలో నేర్పును పెంపొందించుకోవాలి.** అటువంటి వారి విషయంలో నిరంతరం జాగరూకతతో ఉండాలి. దృష్టికి వచ్చిన విషయాల పట్ల తగిన శ్రద్ధ పెట్టకపోవడం వల్ల తీవ్ర నష్టాలకు గురవుతున్న నేపథ్యంలో ఈ బలహీనత నుండి వెంటనే బయటపడేందుకు కృషి చేయాలి.
- **సరెండర్లను తగ్గించాలి.** పార్టీ శ్రేణులలో విప్లవ రాజకీయ కృషిని చైతన్యవంతంగా నిర్వహించడం ద్వారా వర్గ కసిని, వర్గ చైతన్యాన్ని వారిలో పెంపొందించాలి. వారిని బోల్షివీకరించేందుకు రెగ్యులర్‌గా సమావేశాలు నిర్వహించి ఉద్యమాన్ని, పనిని సమీక్షించాలి. సమస్యలను, లోపాలను తగ్గించడం ద్వారా, జరుగుతున్న పరిణామాలను అర్థం చేసుకొని సరైన గైడెన్స్‌ను అందించడం ద్వారా సరెండర్లను తగ్గించాలి.
- **ప్రజలలో రాజకీయ కృషి కొనసాగించడంలో లోపాలను తొలగించుకోవాలి.** ప్రజలను రాజకీయంగా చైతన్యవంతం చేసే కృషి మన కార్యాచరణ అంతటికీ కేంద్రంగా ఉండాలి. దోపిడీ పాలకవర్గాలు, ఎన్‌జిఓలు పెద్దెత్తున్న ముందుకు తెస్తున్న సంస్కరణల పట్ల,



రెట్టింపు చేస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ–ప్రైవేట్ కంపెనీలకు సూపర్ లాభాలను తెచ్చిపెట్టే ప్రధాన మంత్రి పంటల భీమా పథకం లాంటి బూటకపు పథకాలను ప్రవేశపెడుతున్నది.

సామ్రాజ్యవాద అనుకూల, రైతాంగ వ్యతిరేక విధానాల దుష్ఫలితాల వల్ల వ్యవసాయ సంక్షోభ తీవ్రత పెరిగి జాట్లు, పటేళ్ళు, మరాఠాలు, కాపులు లాంటి వ్యవసాయ ఆధారిత 'అగ్ర' కులాల ప్రజలు కూడా పోరాడక తప్పని పరిస్థితులు నెలకొన్నాయి. గతంలో దళితులకు, ఓబిసిలకు రిజర్వేషన్లను వ్యతిరేకించిన ఈ కులాలు ఇప్పుడు తమకు విద్య–ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తున్నాయి.

మోడీ ప్రభుత్వం సామ్రాజ్యవాదుల, దళారీ నిరంకుశ పెట్టుబడిదారీ ప్రయోజనాల కోసమూ 'ఒకే దేశం, ఒకే పన్ను' పేరుతో ప్రజలపై, చిన్న, మధ్య తరహా వ్యాపారస్థులపై పన్నుల పెనుభారాన్ని వేస్తూ, రాష్ట్రాల అధికారాలను కాలరాచివేస్తూ పరోక్ష పన్నుల విధానాన్ని సవరించి వస్తు సేవల పన్ను (జీఎస్‌టీ)ను ప్రవేశపెట్టింది. ఇది అన్ని సరకుల ధరలను తగ్గించి ప్రజలకు తోడ్పడుతున్నదని మోసపూరిత ప్రచారం చేస్తున్నది. జీఎస్‌టీ విధానాన్ని ప్రవేశపెట్టినప్పటి నుంచి ప్రభుత్వం టోకు ధరల సూచికను ప్రకటించలేదు. దేశంలో అయోమయ పరిస్థితి నెలకొని ఉంది. నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలలో మార్పు లేదు. నిజానికి బహుళజాతి సంస్థల, వాటి దళారీల ప్రయోజనాలను నెరవేర్చడానికి హిందూ ఫాసిజం ఆర్థిక రంగంలో చేస్తున్న దాడిలో భాగంగానే జిఎస్‌టి దేశ ప్రజలపై రుద్దబడింది.

ప్రభుత్వానికి వ్యతిరేకంగా పీడిత ప్రజలలో పెంపొందుతున్న అశాంతి, అసంతృప్తిని పక్కదారి పట్టించేందుకు, ప్రజా ఉద్యమాలను నీరుగార్చేందుకు మోడీ–అమిత్‌షా–మోహన్ భాగవత్‌ల ముఠా బ్రాహ్మణీయ హిందూ ఫాసిస్టు భావజాలాన్ని, కశ్మీర్ సమస్యలో పాకిస్తాన్‌కు వ్యతిరేకంగా, సరిహద్దు సమస్యలో చైనాకు వ్యతిరేకంగా జాతీయోన్మాదాన్నీ, కుహనా దేశభక్తినీ రెచ్చగొడుతున్నది. నిజానికి ఈ ముఠా ఎన్నికల సమయంలో 'హిందూ రాజ్య స్థాపన, అయోధ్యలో రామాలయ నిర్మాణం, కశ్మీర్‌కు స్వయంప్రతిపత్తిని కల్పించే 370 ఆర్టికల్ రద్దు, కామన్ సివిల్ కోడ్ (ఉమ్మడి పౌర స్మృతి) అమలు' అనేవి తన ఎజెండాలో లేవనీ, 'అభివృద్ధి' తన ఎజెండా అనీ ప్రజలను మోసగించి అధికారంలోకి వచ్చింది. అయితే అది అధికారంలోకి వచ్చినప్పటి నుంచి హిందూ రాజ్య స్థాపన లక్ష్యాన్ని సాధించడానికి ప్రణాళికాబద్ధంగా పని చేస్తున్నది. ఇందులో భాగంగా దేశవ్యాప్తంగా సంఘ్‌పరివార్‌కు చెందిన అనేక బ్రాహ్మణీయ హిందూ ఫాసిస్టు సంస్థలు చురుగ్గా పనిచేస్తున్నాయి. కొత్తవి వివిధ పేర్లతో పుట్టుకొస్తున్నాయి. ఇవి హిందూ రాజ్య స్థాపన లక్ష్యంతో పైన పేర్కొన్న తమ అసలు ఎజెండాను అమలు జరపడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. వీటి కనుసన్నల్లో గోరక్షణ పేరుతో యావత్తు దేశంలో మత మైనారిటీలపై, దళితులపై 'మాస్ లించింగ్' (సామూహికంగా కొట్టి చంపడం) పెరిగిపోతూ వారిలో భయానక వాతావరణం ఏర్పడుతున్నది. ఇవి ఆదివాసులు, విద్యార్థులు, ప్రొఫెసర్లు, మహిళలు తదితర

అనుకూలంగా పెంపొందుతున్నాయి.

అనుకూలమైన విప్లవ పరిస్థితులను ఉపయోగించుకుంటూ ప్రపంచవ్యాప్తంగా విప్లవోద్యమాలు, ప్రజాస్వామిక పోరాటాలు, జాతివిముక్తి పోరాటాలు తీవ్రతరమవుతున్నాయి. పెట్టుబడిదారీ-సామ్రాజ్యవాద దేశాలలో కార్మికవర్గ, మధ్యతరగతి ప్రజల పోరాటాలు, రేసిస్టు వ్యతిరేక, మతదురహంకార వ్యతిరేక పోరాటాలు పెరుగుతున్నాయి. సామ్రాజ్యవాదుల దోపిడీ విధానాలకు, జోక్యందారీ విధానాలకు, దురాక్రమణ యుద్ధాలకు వ్యతిరేకంగా ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా ఖండాలలోని ప్రజలు ఉద్యమిస్తున్నారు. పాలస్తీనా, ఆఫ్ఘనిస్తాన్, పాకిస్తాన్, కుర్దిస్తాన్, యెమెన్ తదితర వెనుకబడిన దేశాలలో జాతి విముక్తి పోరాటాలు అనేక సంవత్సరాలుగా కొనసాగుతూనే ఉన్నాయి. పర్యావరణాన్ని సమూలంగా ధ్వంసం చేస్తున్న సామ్రాజ్యవాదుల విధానాలకు వ్యతిరేకంగా ప్రపంచవ్యాప్తంగా ఉద్యమాలు పెరుగుతున్నాయి. ఫిలిప్పైన్స్, భారతదేశం, టర్కీ, పెరూ తదితర దేశాల్లో మావోయిస్టు పార్టీల నాయకత్వంలో విప్లవోద్యమాలు సామ్రాజ్యవాదులకూ, బడా భూస్వామ్య, దళారీ నిరంకుశ బూర్జువా వర్గాలకూ సవాలుగా నిలుస్తున్నాయి.

**దేశీయ పరిస్థితి :** సామ్రాజ్యవాదుల దిశానిర్దేశంలో దేశంలో బిజెపి మోడీ నేతృత్వంలోని ఎన్‌డిఏ ప్రభుత్వం, వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు గత మూడేళ్లుగా సామ్రాజ్యవాద ప్రాయోజిత ప్రపంచీకరణ విధానాలను మరింత దూకుడుగా అమలుచేస్తున్నాయి. 'సబ్ కే సాథ్, సబ్ కే వికాస్,' 'మేక్ ఇన్ ఇండియా,' 'స్టార్టప్ ఇండియా' పేరుతో మోడీ ప్రభుత్వం చేస్తున్నదంతా దేశాన్ని సామ్రాజ్యవాదులకు, భారత పాలకవర్గాలకు దోచిపెట్టడమే. సామ్రాజ్యవాద బహుళజాతి కార్పొరేషన్లు, భారత దళారీ కార్పొరేట్ ఘరానాలు దేశాన్ని తమ ఇష్టానుసారంగా దోచుకునేందుకు, వారికి సూపర్ లాభాలను చేకూర్చేందుకూ ఆర్థిక వ్యవస్థలోని అన్ని రంగాలనూ ప్రత్యక్ష విదేశీ పెట్టుబడుల (ఎఫ్.డి.ఐ.) కోసం తెరవడం, దేశ మార్కెట్‌ను సామ్రాజ్యవాద దేశాల సరుకుల డంపింగ్ కేంద్రంగా మార్చివేయడంతో కార్మికులు, రైతాంగం, మధ్యతరగతి ప్రజల బతుకులు అతలాకుతలం అవుతున్నాయి. అయితే ప్రపంచ ఆర్థిక సంక్షోభం ఫలితంగా ఆశించిన రీతిలో దేశంలోకి సామ్రాజ్యవాదుల పెట్టుబడులు రాకపోవడం వల్ల అది అధికారంలోకి వచ్చిన మూడు సంవత్సరాలు గడిచినా మోడీ చెబుతున్న 'మేక్ ఇన్ ఇండియా'లో కూడా పురోగతి ఏమీ లేదు. దేశ పారిశ్రామిక రంగం కునారిల్లుతూనే ఉంది. నిరుద్యోగం, నిత్యావసర వస్తువుల ధరలు, వ్యవసాయ సంక్షోభం పెరిగి ఆయన చెబుతున్న 'అభివృద్ధి'లోని డొల్లతనాన్ని బహిర్గతం చేస్తున్నాయి. పేదరికం నిర్మూలన పేరుతో అది ముందుకు తెచ్చిన వివిధ పథకాలు విఫలమయ్యాయి. మోడీ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాల వల్ల వ్యవసాయ సంక్షోభం పెరుగుతుండడంతో ప్రతి సంవత్సరం 12 వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. దీన్ని కప్పిపుచ్చుతూ రైతాంగంలో భ్రమలు సృష్టించడానికి మరో నాలుగేళ్లలో రైతుల ఆదాయాన్ని



పార్లమెంటరీ ఎన్నికల పట్ల ప్రజలలో నిరంతరం తలెత్తే రకరకాల భ్రమలను తొలగించేందుకు కృషి చేయాలి. తద్వారా ప్రజలలో వర్గ కసిని, చైతన్యాన్ని పెంపొందించి ప్రజాపునాదిని బలోపేతం చేసుకోగలుగుతాం.

- వ్యవసాయక విప్లవ సంస్కరణలను గెరిల్లా యుద్ధంతో, విప్లవ రాజకీయ అధికారంతో జోడించి నిర్వహించడంలో లోపాలను అధిగమించాలి. అంటే రాజకీయ సమీకరణ, సాయుధ చర్యలు, వ్యవసాయక విప్లవ సంస్కరణలను సమన్వయంతో నడపాలి.
- సంఘటితీకరణలో కొనసాగుతున్న లోపాలను అధిగమించాలి. వివిధ ఆందోళనలలో ముందుకు వస్తున్న ప్రజలను వివిధ ప్రజాసంఘాలలో సంఘటితం చేయడం, వారి నుంచి పార్టీ, పిఎల్‌జిఏ, ఐక్యసంఘటనల్ని అభివృద్ధి చేయడం, రిక్రూట్‌మెంట్‌ను పెంచడం అనే ప్రక్రియ నిరంతరం కొనసాగించాలి. వీటిలో జరుగుతున్న లోపాలను తొలగించుకోవాలి.

## ప్రియమైన కామ్రేడ్స్!

ఈ నేపథ్యంలో ప్రస్తుత అంతర్జాతీయ, దేశీయ పరిస్థితిని అర్థం చేసుకొని తగిన కర్తవ్యాలను చేపట్టడం అవసరం.

**అంతర్జాతీయ పరిస్థితి :** ప్రపంచ పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ ఇప్పటికీ సంక్షోభం ఊబిలో కూరుకొని పోయే ఉంది. ఈ సంక్షోభ పరిష్కారానికి సామ్రాజ్యవాదులు చేపట్టిన ఆర్థిక, ద్రవ్య, రాజకీయ విధానాలన్నీ విఫలమయ్యాయి. మరోవైపు, చైనా సోషలిజం-కమ్యూనిజాన్ని వల్లిస్తూనే నూతన సోషల్-సామ్రాజ్యవాద దేశంగా ముందుకు రావడంతో ప్రపంచ ఆర్థిక సంక్షోభం మరింత తీవ్రతరం అవుతున్నది. చైనా సూపర్ లాభాల కోసం వెనుకబడిన ఆఫ్రికా, ఆసియా, లాటిన్ అమెరికా దేశాల ప్రాకృతిక వనరులను, కార్మిక శ్రమశక్తిని తీవ్రంగా దోచుకుంటున్నది. తమకు తలొగ్గని చాద్ (ఆఫ్రికా) వంటి దేశాల అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటున్నది. ప్రపంచంలో చైనా తన ఆధిపత్యాన్ని విస్తరించుకోవడం కోసం వియత్నాం, ఫిలిప్పైన్స్‌లకు చెందిన దక్షిణ, తూర్పు చైనా సముద్ర జలాలలో, పాకిస్తాన్, జిబూతీ వంటి దేశాలలో సైనిక బలగాలను మోహరిస్తూ వాటి సార్వభౌమాధికారానికి బెడదగా మారుతున్నది. చైనా సోషల్-సామ్రాజ్యవాదం చైనా ప్రజలకే కాకుండా ప్రపంచ పీడిత జాతులకు, ప్రజలకు శత్రువుగా మారింది.

అమెరికాను తిరిగి 'గొప్ప దేశం'గా మార్చుతానని జాత్యహంకారాన్ని రెచ్చగొడుతూ అధ్యక్షుడిగా ట్రంప్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఏడు ముస్లిం దేశాలపై ఆంక్షలు విధించాడు. హెచ్1బి వీసా చట్టం సవరించి వలస నిబంధనల్ని కఠినతరం చేశాడు. బహిరంగంగా పర్యావరణ వ్యతిరేక విధానాలను చేపట్టాడు. అణ్వాయుధాలు తయారు చేసుకుంటున్నారనే బూచిని చూపిస్తూ ఇరాన్, ఉత్తర కొరియాలను లొంగదీసుకునేందుకు తీవ్రమైన ఆర్థిక ఆంక్షలను విధించడంతో పాటు వాటిపై యుద్ధ బెదిరింపులను తీవ్రతరం చేశాడు. ఉత్తర కొరియాపై

యుద్ధానికి కాలుదువ్వుతున్నాడు. మెక్సికో, క్యూబా వంటి దేశాలపై రాజకీయ, ఆర్థిక దాడి కొనసాగిస్తున్నాడు. వెనిజులా అంతర్గత వ్యవహారంలో జోక్యం చేసుకుంటూ సైనిక దాడికి సన్నాహాలు చేస్తున్నాడు.

నిజానికి అమెరికా సామ్రాజ్యవాదం 2008 సంక్షోభం వల్ల, దాని యుద్ధ ఆర్థిక వ్యవస్థ సమాజానికే మరింత భారంగా మారిపోవడం వల్ల దాని వనరులు మరింత హరించుకుపోతుండడంతో అది రాజకీయంగా, ఆర్థికంగా, వ్యూహాత్మకంగా బలహీనపడింది. తన ఆర్థిక సంక్షోభ పరిస్థితుల రీత్యా ఆర్థిక రంగంలో అమెరికాకు, ఇయుకు మధ్య పెరుగుతున్న పోటీ రీత్యా, నాటో కూటమి కోసం గతంలో లాగా తాను అత్యధిక నిధుల్ని కేటాయించలేకపోతున్నది. ఈ స్థితిలో అది నాటో కూటమిని మునుపటిలా సమైక్యంగా ఉంచలేకపోతోంది, మునుపటి వలే దాన్ని తన పక్షాన నిలబెట్టుకోలేకపోతోంది. దీంతో అది తన పరిస్థితిని సంఘటితం చేసుకోవడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నది.

ఈ స్థితిలో సామ్రాజ్యవాద రష్యా తన ప్రభావ పరిధులను నిలబెట్టుకోవడానికి ప్రయత్నిస్తున్నది. డోనాల్డ్ ట్రంపు అధికారంలోకి వచ్చిన తర్వాత అమెరికా, రష్యాల మధ్య కొన్ని విషయాల్లో సయోధ్య కనిపించడంతో అమెరికా పాలకవర్గాలలో తీవ్ర వ్యతిరేకతను ట్రంపు ఎదుర్కోవలసి వచ్చింది. సిరియా, ఉక్రెయిన్, ఇరాన్ తదితర వ్యూహాత్మక విషయాలను దృష్టిలో పెట్టుకొని రష్యాపై అమెరికా కొత్తగా ఆంక్షలు విధించింది. దీనికి వ్యతిరేకంగా అమెరికా రాయబారులను పెద్ద సంఖ్యలో తన దేశం నుంచి ఉపసంహరించాలని రష్యా నిర్ణయించింది.

మరోవైపు చైనా సామ్రాజ్యవాద శక్తిగా ఎదిగి ఆర్థిక రంగంలో ప్రపంచ పునర్విభజన కోసం అమెరికాకు గట్టి ప్రత్యర్థిగా నిలబడుతోంది. ఆసియాలో తన పట్టును పెంచుకుంటోంది. ప్రస్తుతం ఒన్ బెల్ట్, ఒన్ రోడ్ (ఓబిఓఆర్) పథకంతో ప్రపంచాధిపత్యం కోసం అది పరుగులు తీస్తోంది.

ఆర్థిక, రాజకీయ, సైనిక రంగాల్లో తమ ప్రత్యర్థి సామ్రాజ్యవాద దేశంగా ఎదుగుతున్న చైనాను దెబ్బతీసేందుకు అమెరికా 2011వ సంవత్సరంలోనే ఆసియా కేంద్రిత విధానాన్ని (ఆసియా–పివోట్ పాలసీ) రూపొందించుకుంది. ట్రంప్ కూడా ఇదే విధానాన్ని అనుసరిస్తూ చైనా వ్యతిరేక దూకుడును పెంచుతున్నాడు. దక్షిణ చైనా సముద్ర జలాలపై తన హక్కు కోసం ఫిలిప్పైన్స్ చేసిన వాదనల్ని సమర్థిస్తూ హేగ్‌లోని అంతర్జాతీయ న్యాయాలయం వెలువరించిన తీర్పును సాకుగా చూపుతూ అమెరికా ఆ ప్రాంతంలోని తన మిత్ర దేశాల తరపున యుద్ధ నౌకల్ని మోహరిస్తూ చైనాతో ఘర్షణల్ని తీవ్రతరం చేస్తోంది. దక్షిణ చైనా, తూర్పు చైనా సముద్రంలోని చమురు, సహజవాయు నిక్షేపాలపై, జల మార్గాలపై పెత్తనం కోసం చైనా–అమెరికాల మధ్య పెరుగుతున్న పోటీ ఆసియా–ఫసిఫిక్ ప్రాంతంలో ఉద్రిక్తతలను పెంచుతూ ఉంది. అంతర్జాతీయ రంగంలో సామ్రాజ్యవాదుల మధ్య వైరుధ్యాల తీవ్రతకు ఈ ప్రాంతం



ఒక ముఖ్యమైన రంగంగా మారుతున్నది.

చైనా సోషల్–సామ్రాజ్యవాదం అనేక వెనుకబడిన దేశాల ప్రత్యేకించి దాదాపు 20 పైగా అరబ్బు దేశాలలోని సహజ వనరులను, మార్కెట్లను కొల్లగొడుతుండడంతో దానికీ అమెరికాతో పాటు వివిధ సామ్రాజ్యవాదుల మధ్య పోటీ పెరుగుతున్నది. యూరప్‌లో ఆధిపత్యం కోసం జర్మనీ, ఫ్రాన్స్, బ్రిటన్‌ల మధ్య పోటీ పెరుగుతున్నది. ఈ స్థితిలో ప్రపంచ వ్యాప్తంగా భౌగోళిక–రాజకీయ సమీకరణలు మారుతున్నాయి.

సామ్రాజ్యవాదుల దురాక్రమణ యుద్ధాలకు వ్యతిరేకంగా, దోపిడీ పీడనలకు వ్యతిరేకంగా ప్రపంచ పీడిత జాతులు, ప్రజలు సాగిస్తున్న విప్లవ, ప్రజాస్వామ్య, జాతి విముక్తి పోరాటాలను అణచివేయడం కోసం సామ్రాజ్యవాదులు, ఆయా దేశాల్లోని వారి దళారీలు ఫాసిజాన్ని అమలు చేస్తున్నారు. మతోన్మాదాన్ని, జాత్యహంకారాన్ని, జాతీయ దురభిమానాన్ని, యుద్ధోన్మాదాన్ని రెచ్చగొట్టి ప్రజలను పోరాటమార్గం నుండి పక్కదారి పట్టించేందుకు ప్రయత్నిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా కార్పొరేట్ మీడియా ఈ భావాలతో ప్రజల మెదళ్ళను నిరంతరం కలుషితం చేస్తున్నది. మరోవైపు ప్రజల సమరశీలతను, పోరాట చేవను దెబ్బతీసేందుకు సామ్రాజ్యవాద ప్రాయోజిత ఎన్‌జీఓలు వెనుకబడిన దేశాల్లో క్రియాశీలంగా పనిచేస్తున్నాయి. పీడిత వర్గాలను వర్గ ప్రాతిపదికన ఏకం కాకుండా చూసేందుకు పోస్టు మాడర్నిజం సైద్ధాంతిక దాడి కొనసాగుతున్నది. ప్రచండ–అవాకిన్‌ల నయా రివిజనిజంతోపాటు రకరకాల రివిజనిజం, పార్లమెంటరిజం, మన దేశంలో గాంధీయిజం కూడా ప్రజల్ని పోరాట మార్గం నుండి పక్కదారి పట్టించడానికి ప్రయత్నిస్తున్నాయి.

జాత్యహంకారం పునాదిగా ఫాసిస్టు భావజాలాన్ని పెంపొందిస్తూ అమెరికా, యూరప్ దేశాల్లో మితవాద, కన్జర్వేటివ్, ఫాసిస్టు పార్టీలు క్రమంగా బలం పుంజుకుంటూ అధికారంలోకి వస్తున్నాయి. జర్మనీలో గత సంవత్సరం అక్టోబర్–నవంబర్ నెలల్లో జరిగిన రాష్ట్రాల ఎన్నికల్లో ఏంజెలా మర్కెల్ పార్టీ ఓటమి పాలయ్యి, ఫాసిస్టు పోకడలున్న పార్టీలు గెలిచాయి. అమెరికాలో ఒబామా అనుసరించిన ఆర్థిక, రాజకీయ, సైనిక, విదేశాంగ విధానాలు ఏవీ అమెరికా ఆర్థిక సంక్షోభాన్ని పరిష్కరించలేక ఘోరంగా విఫలమయ్యాయి. ఈ స్థితిలో నూతన రాష్ట్రపతి డోనాల్డ్ ట్రంప్ నాయకత్వాన అమెరికా పాలకవర్గాలు శ్వేత జాతి అహంకారాన్ని రెచ్చగొడుతున్నాయి. ఆ దేశంలో నల్ల జాతీయులపై, ముస్లింలపై, అమెరికనేతర వలస ప్రజలపై జాతి ఉన్మాద దాడులు పెరిగిపోతున్నాయి.

మొత్తంగా చూసినప్పుడు అంతర్జాతీయంగా మౌలిక వైరుధ్యాలు – సామ్రాజ్యవాదానికీ, పీడిత జాతులకు, ప్రజలకు మధ్యనున్న వైరుధ్యం; సామ్రాజ్యవాద దేశాల్లో/పెట్టుబడిదారీ దేశాల్లో–బూర్జువా వర్గానికీ, కార్మిక వర్గానికీ నడుమ వైరుధ్యం; సామ్రాజ్యవాదుల నడుమ వైరుధ్యం రోజురోజుకు తీవ్రతరమవుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా విప్లవ పరిస్థితులు మరింత